# డిజిటల్ దిశగా జనగణన : స్వీయ గణనకు

# శ్రీకారం

### -మహబూబ్‌నగర్‌లో సెన్సస్-2027 తొలి దశ ప్రారంభం

### - ప్రజలందరూ 100% పాల్గొనాలి




**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి బ్యూరో)** జనాభా గణన 2027లో భాగంగా మొదటి దశ “స్వీయ గణన” కార్యక్రమాన్ని జిల్లాలో ఆదివారం ఘనంగా ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్ సమీపంలో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన “హ్యాపీ సండే” కార్యక్రమంలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కలిసి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2011 తర్వాత జరగాల్సిన జనాభా గణన కరోనా కారణంగా వాయిదా పడిందని, ఇప్పుడు కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సెన్సస్-2027ను ప్రారంభించాయని తెలిపారు. మొదటిసారిగా ఈ ప్రక్రియను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్నామని చెప్పారు.

# డిజిటల్ స్వీయ గణనను సద్వినియోగం చేసుకోవాలి


### – ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 26**
**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
స్వీయ గణనను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి,
స్వీయ గణన ప్రక్రియ ను ప్రారంభించిన,జిల్లా నూతన కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, జిల్లా ఎస్పి డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్,
జన గణన ప్రక్రియలో భాగంగా ఆదివారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, జిల్లా ఎస్పి డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, స్వీయ నమోదు చేసుకున్నారు. జన గణనలో ఎవరికి వారు స్వయంగా వివరాలు నమోదు చేసుకునేలా అందుబాటులోకి తెచ్చిన ఆన్ లైన్ వెబ్ సైట్ హెచ్ టి టి పి ఎస్: /సి సెన్సిటివ్ గౌట్ ఇన్ ద్వారా తన వివరాలను నమోదు చేసుకున్నారు.నాగర్ కర్నూల్ జిల్లాలో జనగణన 2027 కార్యక్రమానికి సంబంధించి స్వీయ గణన ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మరియు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఘనంగా ప్రారంభించారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ గణన వివరాలను స్వయంగా





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట







# కలం--పాలన కలిసినపుడే

# సమాజానికి దిశ

### జర్నలిస్టులు-రాజకీయ నాయకులు వేరు కాదన్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




మహబూబ్‌నగర్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం క్రౌన్ గార్డెన్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు మరియు రాజకీయ నాయకులు వేరు కాదని, ఇద్దరూ సమాజ సేవకులేనని పేర్కొన్నారు. జర్నలిస్టులను తన కుటుంబ సభ్యులుగా భావిస్తున్నానని తెలిపారు. తాను చేస్తున్న సహాయ కార్యక్రమాలను వక్రీకరించి చూడొద్దని విజ్ఞప్తి చేసిన ఆయన, మంచి పనులను ప్రజలకు చేరవేయడం

# ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడు ?

### 10 గ్రామాల ప్రజల కష్టాలను తీర్చేది ఎవరు?

### జిల్లా కలెక్టరా? ప్రజా ప్రతినిధులా?



## డిజిటల్ స్వీయ గణనను

# సద్వినియోగం చేసుకోవాలి

ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ. జనగణన వంటి కీలక ప్రక్రియలో ప్రతి పౌరుడు బాధ్యతగా పాల్గొనాలని, ఖచ్చితమైన సమాచారం అందించడం ద్వారా ప్రభుత్వానికి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడంలో సహకరించాలని పిలుపునిచ్చారు. జన గణన ప్రక్రియను సులభంగా, సమగ్రంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం డిజిటల్ స్వీయ గణన విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. ఆన్లైన్ ద్వారా ప్రజలు తమ వ్యక్తిగత, కుటుంబ వివరాలను వెబ్ పోర్టల్ లో కానీ , మొబైల్ యాప్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారని కలెక్టర్ తెలిపారు.
ఈ స్వీయ గణన కార్యక్రమం నేటి ఆదివారం నుండి మే 10వ తేదీ వరకు కొనసాగుతుందని కలెక్టర్ చెప్పారు. ఈ కాలంలో జిల్లాలోని ప్రతి కుటుంబం తమ వివరాలను సమగ్రంగా నమోదు చేసుకోవాల్సిందిగా అధికారులు సూచించారు. ఇంటర్నెట్ సౌకర్యం ఉన్న వారు స్వయంగా వివరాలు నమోదు చేసుకోవచ్చని, అవసరమైన వారికి గ్రామ, వార్డు స్థాయిలో సహాయం అందుబాటులో ఉంటుందని, జిల్లాలో ఎవరూ ఈ అవకాశాన్ని వదులుకోకుండా ముందుకు వచ్చి పాల్గొనాలని కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ప్రత్యేకంగా కోరారు. జనగణన ప్రక్రియలో సాంకేతికతను వినియోగించి సమగ్రతను పెంచడం, ప్రతి పౌరుడి వివరాలు జన గణనలో చేరేలా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన డిజిటల్ స్వీయ గణన ప్రక్రియను జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఖచ్చితమైన జనగణన డేటా ఆధారంగా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, వనరుల పంపిణీ వంటి అంశాలు మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. అదేవిధంగా
జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ.ప్రతి పౌరుడి వివరాలు జన గణనలో చేరేలా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన డిజిటల్ స్వీయ గణన ప్రక్రియను జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలు తమ వివరాలను నిజాయితీగా నమోదు చేయాలని సూచించారు. వ్యక్తిగత సమాచారం భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని, ప్రజల సహకారం అత్యంత అవసరమని తెలిపారు.
ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మరియు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ స్వీయ గణనను పూర్తి చేసుకున్నట్లు సూచించే అవగాహన గోడపత్రికను ఆదివారం ఆవిష్కరించారు.
ఈ గోడపత్రిక ద్వారా స్వీయ గణన ప్రక్రియ పూర్తి చేసిన కుటుంబాలు తమ ఇళ్ల వద్ద అతికించుకునే విధంగా రూపొందించారు. దీని ద్వారా ఇతరులకు కూడా ఈ కార్యక్రమంపై అవగాహన కలుగుతుందని, ఇంకా నమోదు చేయని వారు ప్రోత్సాహం పొందుతారని వారు తెలిపారు.

## డిజిటల్ దిశగా జనగణన : స్వీయ గణనకు శ్రీకారం

ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు జరుగనున్న స్వీయ గణనలో ప్రజలు 100 శాతం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు తమ మొబైల్, కంప్యూటర్ లేదా టాబ్ ద్వారా సెన్సస్ పోర్టల్‌లో కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవచ్చని, సరైన సమాచారం అందించడం ద్వారా భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు ఖచ్చితంగా రూపొందించవచ్చని పేర్కొన్నారు. పట్టణంలో జనాభా గణనీయంగా పెరుగుతోందని, ప్రస్తుతం సుమారు 3.50 లక్షలకు చేరిందని అంచనా ఉందన్నారు. ఈ పెరుగుదలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలంటే ఖచ్చితమైన గణాంకాలు అవసరమని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, సెన్సస్–2027 ప్రక్రియను రెండు దశల్లో నిర్వహిస్తామని తెలిపారు. మొదటి దశ హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30, 2026 వరకు కొనసాగుతుందని, రెండవ దశ అసలు జనాభా గణన 2027 ఫిబ్రవరిలో దేశవ్యాప్తంగా ఏకకాలంలో జరుగుతుందని చెప్పారు. స్వీయ గణన పోర్టల్ ద్వారా పౌరులు 33 ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేసుకోవచ్చని వివరించారు.
ఉదయం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు ఎప్పుడైనా వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉందని, నమోదు అనంతరం లభించే ఎస్ ఈ ఐ డి ను భద్రపరచుకోవాలని సూచించారు. అనంతరం ఎన్యూమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ఆ ఐడీ చూపిస్తే ప్రక్రియ వేగవంతమవుతుందని తెలిపారు. యువత, విద్యార్థులు ముందుండి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఆన్‌లైన్ నమోదు -- సులభ దశలు సెన్సస్ అధికారిక వెబ్‌సైట్‌ను ఓపెన్ చేసి, భాష ఎంపిక అనంతరం మొబైల్ నంబర్‌తో ఓటిపి ద్వారా లాగిన్ అవ్వాలి. చిరునామా వివరాలు నమోదు చేసి, కుటుంబానికి సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి. చివరగా సమర్పించగానే ఎస్ ఈ ఐ డి జనరేట్ అవుతుంది.
హ్యాపీ సండేలో సందడి ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారుల నృత్యాలు, మ్యాజిక్ షోలు, ఆటపాటలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, మేయర్ గుమ్మాల మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, డి.పి.ఆర్.ఓ శ్రీనివాస్ తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.05

# ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడు ?

నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)

నారాయణపేట మండలం అప్పక్పల్లి టు కోయిలకొండ వయా కోటకొండ వరకు 27 కిమీ దాదాపుగా 56కోట్ల రూపాయలతో డబల్ రోడ్డు మంజూరు చేయడం జరిగింది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం, అప్పటి ఐటీ శాఖడ మున్సిపల్ మంత్రివర్యులు కేటీఆర్ 56 కోట్ల రూపాయలతో శంకుస్థాపనలు చేశారు , దాంతో ఈ ప్రాంత ప్రజలు ముఖ్యంగా కోటకొండ, బోయిలపల్లి , బొమ్మన్ పాడు, అభంగాపూర్, తిరుమలపూర్ గ్రామాల ప్రజలు చేసిన పోరాటం ఫలించిందని, ప్రజలు చేసిన పోరాటాల ఫలితంగా డబల్ రోడ్డు మంజు కావడంతో చుట్టుపక్కల ప్రజలు చాలా సంతోషించారు. డబల్ రోడ్డు మంజూరు అయింది అని , సంతోషపడ్డారు.పనులను ప్రారంభించి అప్పక్పల్లి టు బోయిలపల్లి వరకు రోడ్డును పూర్తి చేశారు .సంవత్సరం కాలంలో, బోయిలపల్లి టు బొమ్మనపాడు వరకు దాదాపు 4 కిలోమీటర్లు రోడ్డును వేయకుండా వదిలేశారు.కాంట్రాక్టర్ ని అడిగితే బిల్లులు రావడం లేదు ,అందుకే ఆపేశానని చెప్తున్నారు. రెండు సంవత్సరాలు గడుస్తున్న ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే , ఎంపీ ,కలెక్టర్ ఎవరు స్పందించడం లేదు. ఆ చుట్టుపట్ల ప్రజలు నిత్యం వందలాది మంది నారాయణపేట జిల్లా కేంద్రానికి వ్యాపారం మీద, రెవెన్యూ పనుల కొరకు , ముఖ్యంగా ఎవరైనా అనారోగ్యం పాలైతే హాస్పిటల్ కి వెళ్లడానికి అంబులెన్స్ రావడానికి కూడా పరిస్థితి లేదు. ముఖ్యంగా కోటకొండ ,తిరుమలపూర్, అబంగాపూర్ ,బొమ్మను పాడు, నమలపల్లి ,గని మోని బండ గ్రామాల మహిళలు, గర్భవతులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి ఇదే దారిన వెళ్లాల్సి ఉంటుంది . కానీ ఆ దారిలో వెళ్లాలంటే నరకం కన్నా దారుణమైన పరిస్థితి. ఈ చుట్టుపక్కల ప్రాంత విద్యార్థులు చదువుకోడానికి నారాయణపేటకు వందలాదిమంది వెళు తుంటారు.వెళ్లాలంటే బస్సులు రావాలి .రోడ్డు పరిస్థితి చూసి బస్సులు నడిపించడమే మానేశారు. ఆర్టీసీ వారు దాంతో విద్యార్థులు ప్రైవేట్, వాహనాలను అశ్రయించాల్సి వస్తుంది. ప్రవేట్ వాహనాల వాళ్ళు కూడా ప్రజలు ఎక్కుతున్నారు అని సంతోషించాలో లేక ఆ రోడ్డు మీద వాహనాలు నడపలేక వచ్చిన డబ్బులు రిపేర్లకి పెట్టాల్సి వస్తున్నది.దాంతో ప్రైవేట్ వాహనాల వాళ్లు కూడా నడపలేక ,జీవనం గడుపుకోలేక వచ్చిన డబ్బులు ఆ వాహనాల రిపేర్లకి సరిపోవడంతో లబోదిబోమంటున్నారు.ఇన్ని సంఘటనలు ఇన్ని చుట్టుపక్కల ప్రజల ప్రాంతాల బాధలు చూసి చూడనట్టు ఉంటున్న జిల్లా ఆర్ అండ్ బీ అధికారులు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ,ఎంపీలు ఉన్న ఈ రోడ్డు దుస్థితి గురించి ఎవరు పట్టించుకోకపోవడం దారుణం. కోటకొండలో వామపక్ష పార్టీలైన సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు, స్థానిక ఎమ్మెల్యేకు అనేక సందర్భాలుగా అనేక సార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఆందోళనలు చేశారు.అందరూ తీసుకోవడమే తప్ప ఎవరు రోడ్డుమీద దృష్టి సారించలేకపోతున్నారు. జిల్లాకు ఇప్పటికీ కలెక్టర్లు వస్తున్నారు కలెక్టర్లు మారిపోయారు.కానీ రోడ్డును పట్టించుకునే కలెక్టర్ గానీ , ఆర్ అండ్ బి అధికారులు కానివ్వండి ,ప్రజాప్రతినిధులు ఎవరు కూడా అప్పక్పల్లి నుండి కోటకొండ –కోయిలకొండ వరకు మంజూరైన డబల్ రోడ్డు మీద దృష్టి పెట్టలేకపోతున్నారు. దాంతో ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర రవాణా అసౌకర్యం కలుగుతున్నది. ఇప్పటికైనా కొత్త జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు ,ఎంపీలు ప్రజాప్రతినిధులు స్పందించి మధ్యలో ఆగిపోయిన డబల్ రోడ్డు పనులను పూర్తి చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. వచ్చేది వర్షాకాలం కాబట్టి రాకపోకలకు ఇంకా ఇబ్బందులు కలుగుతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలం వచ్చేలోపు రోడ్డు పనులు పూర్తి చేయకపోతే ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి వామపక్ష పార్టీలైన సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ సిద్ధమవుతున్నది .చూడాలి ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు జిల్లా అధికార యంత్రాంగం స్పందించి ప్రజల ఆకాంక్ష అయినా డబల్ రోడ్డు పనులను పూర్తి చేస్తారో ?లేదో ?
8,,9,102

# రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలో నాగర్కర్నూల్ విద్యార్థుల ప్రతిభ



నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)
హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో 9వ,రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీ లో నాగర్ కర్నూల్ తైక్వాండో విద్యార్థులు ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారు.ఈ పోటీలలోపుంసే గర్ల్స్ సబ్ జూనియర్ కలర్ బెల్ట్ విభాగంలో శృతిక గోల్డ్ మెడల్,శ్రావ్య సిల్వర్ మెడల్,ఆద్రిక బ్రౌన్ మెడల్ సాధించగా,పుంసే గర్ల్స్ సబ్ జూనియర్ బ్లాక్ బెల్ట్ విభాగంలో
హృతిక సాగర్ సిల్వర్ మెడల్,పుంసే బాయ్స్కలర్ బెల్ట్ విభాగంలో పార్థసారథి బ్రౌన్ మెడల్,
పుంసే బాయ్స్ క్యాడెట్ బెల్ట్ విభాగంలో ప్రియాంశ్‌సాయి సిల్వర్ మెడల్,కుంసే బాయ్స్ క్యాడెట్ బ్లాక్ బెల్ట్ విభాగంలో మణికంఠ గోల్డ్ మెడల్, రెండు గోల్డ్ మెడల్స్,మూడు సిల్వర్,మెడల్స్,రెండు బ్రౌన్ మెడల్ సాధించారు.ఉత్తమ ప్రతభ కనపర్చి మెడల్స్ సాధించిన విద్యార్థులను తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ వహాజ్ అలీ ఖాన్,వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం కృష్ణ,ట్రెజరర్ మారుతి వరప్రసాద్ నాగర్ కర్నూల్ తైక్వాండో జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ తెప్ప శ్రీనివాస్,జనరల్ సెక్రెటరీ రవికుమార్,ట్రెజరర్ స్వాతి లు అభినందించారు.

## బస్సు--లారీ ఢీ అతివేగంతో ప్రమాదం, పలువురికి గాయాలు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 26:**
శనివారం రాత్రి 8 గంటల సమయంలోపీలేరు నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన సిఎంఆర్ ట్రావెల్స్ బస్సు నెంబర్ ఎన్ ఎల్ 02 బి 3095 ప్రమాదానికి గురైంది. జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం మునుగాల గ్రామ శివారులోని మామిడి తోట సమీపంలో,ఎన్ హెచ్–44 హైవే రోడ్డుపై ముందుకు వెళ్తున్న లారీ నెంబర్ ఏపీ38 యుఎల్ 3449 ను వెనుక నుంచి బస్సు ఢీకొట్టింది.పోలీసుల సమాచారం ప్రకారం,బస్సు డ్రైవర్ సుబ్రహ్మణ్యం అతివేగం మరియు నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగింది అని.ఈ ఘటనలో అంజలి (45)కు తల మరియు నడుముపై రక్తగాయాలు కాగా,శిరిష (25)కు ఎడమ కాలి పాదం మరియు మోకాలిపై ఎముక విరిగింది.మిగతా ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడి ప్రథమ చికిత్స పొందిన అనంతరం మరో బస్సులో తమ తమ ఊర్లకు వెళ్లిపోయారు. అంజలి భర్త మల్లకుంట్ల నాగరాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇటిక్యాల ఎస్ఐ కె.రవి,తెలిపారు.

## కలం--పాలన కలిసినపుడే సమాజానికి దిశ

జర్నలిస్టుల బాధ్యత అని స్పష్టం చేశారు. అదే సమయంలో తప్పులు జరిగితే వాటిని సరిదిద్దే బాధ్యత కూడా మీడియాదేనని అన్నారు. “మీ కలానికి ముగింపు లేదు... రాజకీయాలు శాశ్వతం కాదు” అంటూ సమాజంలో మీడియా ప్రాముఖ్యతను ఆయన గుర్తుచేశారు.
పాలమూర్ ప్రాంత ప్రశాంతత కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే, తాను ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. గర్భిణీల కోసం ప్రారంభించిన యెన్నం హెల్త్ కిట్ల పథకం కింద ఇప్పటివరకు 850 కిట్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. యెన్నం హెల్త్ కార్డు ద్వారా అవసరమైతే ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా ఉచిత వైద్య సేవలు అందిస్తామని చెప్పారు.ప్రెస్ క్లబ్‌కు ప్రింటర్, కంప్యూటర్ అందించేందుకు హామీ ఇచ్చిన ఆయన, బాధ్యతలను విస్మరిస్తే సమాజానికి నష్టం కలుగుతుందని హెచ్చరించారు. జర్నలిస్టులు సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తారని, విలువలను కాపాడాల్సిన అవసరం ఉందని సూచించారు.విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపరిచేందుకు 20 వేల మందికి మార్పు తీసుకురావడం లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఏటీసీ సెంటర్‌లో నూతన సదుపాయాలు కల్పిస్తున్నామని, మహబూబ్‌నగర్‌ను అన్ని రంగాల్లో ముందంజలో నిలపడం తన లక్ష్యమని చెప్పారు. నాయకులు సరైన మార్గంలో నడవడానికి ప్రజలు, జర్నలిస్టులు ఇచ్చే సూచనలు, సలహాలు ఎంతో కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు.

# మద్దతు ధర ప్రకటించిన 4 వేల కోట్ల రూపాయలు రైతులు నష్టపోయారు

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)**

కేంద్ర ప్రభుత్వం మద్ద ధరలు ప్రకటించినప్పటికి రైతులు ఈ యాసంగి పంటలో 4 వేల కోట్ల రూపాయలు నష్టపోయారని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ విమర్శించారు. ఆదివారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు .రైతు మద్దతు ధరలను నిర్ణయించి చట్టబద్ధంగా అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో లేకపోవడం కారణంగానే నేడు రైతులు 4వేల కోట్ల రూపాయలు మేర నష్టపోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.కొనుగోలు కేంద్రాలలో రైతుల నుంచి క్వింటాలకు 4 నుండి 5 కిలోల చొప్పున తరుగు చూస్తున్నారని వాటిని అరికట్టడంలో ప్రభుత్వ అధికారులు విఫలమవుతున్నారని అన్నారు అమెరికా భారత్ మధ్య వాణిజ్య ఒప్పందంలో భాగంగా రైతులకు తీవ్రంగా నష్టపోయే విధానాలపైన సంతకం చేయడం దారుణమని విమర్శించారు . ఇటీవల కొత్తగూడెంలో మూడు రోజులపాటు రాష్ట్ర మూడవ మహాసభలు విజయవంతంగా ముగిశాయని ఈ మహాసభల్లో రైతులకు సంబంధించిన 31 అంశాల పైన చర్చించి తీర్మానం చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో రైతు సంక్షేమం కోసం తమ సంఘం ఆధ్వర్యంలో సమరసిల పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు తో పాటు 28 మందితో రాష్ట్ర కార్యదర్శి వర్గమును ఏకగ్రీవంగా మహాసభలు ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు .రైతు భరోసా పథకాన్ని తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకాన్ని వ్యవసాయ కూలీలకు అట్లనే కౌలు రైతులకు అమలు చేస్తానని తన ఎన్నికల మేనిఫెస్టో పేర్కొన్న నేటికీ అమలుకు నోచుకోవడం లేదని అన్నారు.




తెలంగాణ రైతు సంఘం నారాయణపేట జిల్లా కార్యదర్శి అంజిలయ్యా గౌడ్ మాట్లాడుతూ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూనిర్వశితులకు నష్టపరిహారం అందరికీ అందివ్వాలని డిమాండ్ చేశారు . భూ నిర్వాసితులకు నష్టపరిహారం తో పాటు అర్హులైన వారందరికీ ఇల్లు స్థలాలు వారి పిల్లలకు గురుకుల పాఠశాలలో సైనిక పాఠశాలలో చదివేందుకు అవకాశం కల్పించాలని కోరారు సీఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి అందజేయని మిల్లులపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అవినీతికి పాల్పడిన మిల్లు యజమానులపై క్రిమినల్ కేసులు మోపాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండెగారి దస్తప్ప తదితరులు పాల్గొన్నా

## ఘనంగా వాసవిమాత జయంతి ఉత్సవాలు



**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మొదటిసారిగా శ్రీవాసవి మాత జయంతిని ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహించాలని ఇచ్చిన ఆదేశాలమేరకు ఆదివారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజావాణి ఆఫీస్ నందు జిల్లా క్రీడా శాఖ అధికారి శెట్టి వెంకటేష్ ఏవో శ్రీధర్ ఆధ్వర్యంలో వాసవి మాత జయంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం నకు నారాయణ పేట జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సుంకు ఉమేష్ , రాష్ట ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధి కొత్త శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ వాసవి మాత జయంతిని అధికారికంగా ప్రకటించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, స్థానిక మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి కి , కల్వ సుజాత కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ జనరల్ సెక్రటరీ శ్రీ కట్టా సురేష్ , శ్రీనివాస్ శెట్టి,సతీష్ పాలాది,డాక్టర్ శివ ప్రసాద్, బొడ్డు శివప్రసాద్ పూరి వెంకటేష్,జగదీశ్ మరియు అనుపూర్ రఘునాథ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.....

# లేబర్ కోడ్స్ రద్దు నినాదంతో 140వ మేడే వేడుకలు జరపాలి

## ఐఎఫ్టియు పిలుపు

మల్దకల్ ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):మల్దకల్ మండలం ఎల్కూరు గ్రామంలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మేడే పోస్టర్లను ఆవిష్కరించారు.శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కార్మికులు పోరాడి సాధించుకున్న 140వ,మేడే దినోత్సవాన్ని లేబర్ కోడ్స్ రద్దు చేయాలనే డిమాండ్‌తో నిర్వహించాలని పిలుపునిచ్చారు.అమెరికాలోని చికాగోలో 8 గంటల పని దినం కోసం జరిగిన కార్మికుల పోరాట ఫలితంగానే ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం అమలులోకి వచ్చిందని తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వ్యతిరేకమని,ఇవి 12 గంటల పని విధానానికి దారితీసే ప్రమాదం ఉందని విమర్శించారు.వందేళ్లుగా సాధించిన కార్మిక హక్కులను పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చుతున్నారని ఆరోపించారు.2026 ఏప్రిల్ 1 నుండి ఈ లేబర్ కోడ్స్ అమలు చేయాలనే నిర్ణయం ప్రజాస్వామిక విలువలకు విరుద్ధమని,కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించే స్వరాలను అణచివేస్తోందని పేర్కొన్నారు. అంతర్జాతీయ అంశాలపై మాట్లాడుతూ,ఇరాన్‌పై అమెరికా యుద్ధ విధానాన్ని ఖండించడంలో భారత ప్రభుత్వం మెత్తని వైఖరి




ప్రదర్శించిందని విమర్శించారు.ఈ పరిస్థితుల ప్రభావంతో గ్యాస్,నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినట్లు తెలిపారు.మేడే అమరవీరుల స్ఫూర్తితో కార్మికులు హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హోలింపాష,ఐఎఫ్టియు నాయకులు ప్రసాద్,బిసన్న, లక్ష్మన్న,భరత్,చందు,మార్క్,దావీదు,కిష్టాఫర్,వర్జరన్న,నవీన్,ఆనందు రాజు,ఉలిగా రాజు,ఇబ్రాహిల్,శివన్న తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ మాత జయంతి వేడుకలు



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి బ్యూరో)**

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాసవీ మాత జయంతి ఉత్సవాలను జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీ మాత చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్యాగనిరతి, ధర్మనిష్ఠ, సమాజహిత భావనలకు ప్రతిరూపమైన ఆర్య వైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొనాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, డి.ఆర్.ఓ రాం రెడ్డి, డి.పి.ఆర్.ఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ సువర్ణ రాజ్‌తో పాటు ఆర్య వైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్టలను బలోపేతం చేద్దాం

**-చదువే భవిష్యత్తు... తల్లిదండ్రులకు అవగాహన**

**-హాస్టల్ అధికారి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రవేశాల డ్రైవ్**




**చిన్నంబావి,ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామంలో "బడి బాట" కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది.సంక్షేమ వారోత్సవాల చివరి రోజు ఆదివారం ఎస్సీ బాలుర వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రవేశాల డ్రైవ్ నిర్వహించారు. హాస్టల్ సిబ్బందితో కలిసి బడికి దూరంగా ఉన్న విద్యార్థులను గుర్తించి, వారి ఇళ్ల వద్దకు వెళ్లి తల్లిదండ్రులకు విద్య ప్రాముఖ్యతను వివరించారు.చదువు ద్వారా పిల్లల భవిష్యత్తు ఎలా మారుతుందో ఉదాహరణలతో చెప్పి, ప్రభుత్వ పాఠశాలల్లో లభించే సౌకర్యాలను వివరించారు. ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు,యూనిఫాం, మధ్యాహ్న భోజనంతో పాటు ఈ.విద్యాసంవత్సరం నుంచి ప్రతిరోజూ పుష్టికరమైన అల్పాహారం కూడా అందిస్తామని తెలిపారు.అదే విధంగా, సంక్షేమ హాస్టళ్లలో చేరితే వసతి, భోజనం, ఇతర అవసరాలు అన్నీ ఉచితంగా లభిస్తాయని పేర్కొన్నారు. ఈ అవకాశాలను వినియోగించుకుని తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలు, హాస్టళ్లలో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో పాఠశాలలు, హాస్టళ్లలో ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవడంతో పాటు, విద్యార్థుల్లో చదువుపట్ల ఆసక్తి పెంచే ప్రయత్నం చేశారు.



## సర్పంచ్ దంపతులకు సన్మానం

**చిన్నంబావి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని మియాపూర్ గ్రామంలో ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. అల్లంపూర్ తాలూకా మానపాడు మండలం ఏ బూడిదపాడు గ్రామ సర్పంచ్ కావేరి రాజశేఖర్ దంపతులను చిన్నంబావి బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఘనంగా సత్కరించారు. గ్రామ అభివృద్ధి, ప్రజాసేవలో చూపుతున్న కృషికి గుర్తింపుగా శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమంలో వెలగొండ బీజేపీ ఉపసర్పంచ్ రజిత వినోద్ గౌడ్, ఉష, రాకేష్, గుజ్జుల విష్ణు, మౌలాలి, ఉమా, బాలస్వామి, జీవన్ రెడ్డి, యాపర్ల రవి గౌడ్ పాల్గొన్నారు.



# వాసవి మాత జయంతికి పోలీసుల ఘన నివాళి

**- జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహణ**
**- శాంతి, ఐక్యతకు పిలుపు**



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి బ్యూరో)**
వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆదివారం ఘనంగా నివాళు లర్పించారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాత చిత్రపటానికి పూలమాలలు సమర్పించి స్మరించారు. కార్యక్రమం ఏ అర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.
ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ వాసవి మాత జీవితం శాంతి, అహింస, ధైర్యం, త్యాగం, సమానత్వం వంటి ఉన్నత విలువలకు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. ఆమె ఆచరించిన సత్యం, నీతి, పరస్పర గౌరవం వంటి లక్షణాలు నేటి సమాజానికి మార్గదర్శకమని తెలిపారు.
ప్రస్తుత కాలంలో సమాజంలో శాంతి, సహనం, ఐక్యత అత్యవసరమని, ప్రతి ఒక్కరూ ఈ విలువలను తమ దైనందిన జీవితంలో ఆచరించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. వాసవి మాత ఆత్మత్యాగం సామాజిక న్యాయం, స్త్రీ గౌరవం, అహింసా సిద్ధాంతాలకు ప్రతీకగా నిలిచిందని చెప్పారు. వాసవి మాత ఆశీస్సులు అందరికీ లభించాలని కోరుతూ జిల్లా ప్రజలకు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ కృష్ణయ్యతో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మల్దకల్‌లో ఘనంగా వాసవి జయంతి వేడుకలు




**మల్దకల్ ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):**
మల్దకల్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం వాసవి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి 108 కలశాలతో క్షీరాభిషేకం,కుంకుమార్చన,మహా మంగళహారతి నిర్వహించారు. వాసవి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తూ,భక్తులు ఆయనకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం బైక్ ర్యాలీ చేపట్టి ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మనసాని నాగరాజు,బాదాం శ్రీనివాసులు,ఇల్లూరు గంగాధర్,ఇల్లూరు నాగరాజు,నరహరి వెంకటేష్,గనేకల్ వీరేష్,బాదాం లక్ష్మీ దేవమ్మతో పాటు ఆర్యవైశ్య సోదర సోదరీ మణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి : శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి బ్యూరో)**
మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రౌన్ గార్డెన్‌లో మహబూబ్‌నగర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశానికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి జర్నలిస్ట్‌కు అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని, చిన్నా పెద్దా పత్రికల జర్నలిస్టుల మధ్య తేడా చూపకుండా అందరికీ సమానంగా ఇవ్వాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అక్రిడేషన్ కార్డులతో పాటు జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అందించామని, వాటి ద్వారా కుటుంబ సభ్యులకు కూడా ఉచిత వైద్యం కల్పించినట్టు గుర్తుచేశారు. ప్రస్తుతం అనేక జర్నలిస్టుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.
ప్రజా సమస్యలను వెలికి తీయడం, ప్రభుత్వాన్ని ప్రజల పక్షాన నిలదీయడం లక్ష్యంగా ఎంతో మంది ఈ వృత్తిలోకి వచ్చారని, అలాంటి జర్నలిస్టులకు అవసరమైన మద్దతు అందాల్సిన అవసరం ఉందన్నారు.
తమ ప్రభుత్వం ఉన్న సమయంలో పలువురికి డబుల్ బెడ్రూమ్ ఇళ్లు అందించామని, ఇంకా కొందరికి ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం మారడంతో ఆ ప్రక్రియ నిలిచిపోయిందని పేర్కొన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి అర్హత ఉన్న జర్నలిస్ట్‌కు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాన్ని కూడా డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, స్థలాల విషయంలో ఐక్యంగా కలిసి అడగాలని జర్నలిస్టులకు సూచించారు.



## నూతన దంపతులకు ఆశీర్వాదాలు అందించిన మారుతి కిరణ్ బూనేటీ



**గండీడ్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)**
గండీడ్ మండలంలో జరిగిన వివాహ వేడుకలో బీజేపీ పరిగి అసెంబ్లీ, ఇంచార్జ్ శ్రీ మారుతి కిరణ్ బూనేటీ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండల బీజేపీ మాజీ అధ్యక్షులు ప్రభు నాయక్ సోదరుని వివాహ సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో బీజేపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ మండల అధ్యక్షులు కృష్ణ ప్రభు నాయక్, నరసింహ, శ్రీనివాస్, నరేష్, కృష్ణ, రఘు తదితరులు హాజరై వధూవరులకు ఆశీస్సులు అందించారు. వేడుక ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

## జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

**- అక్రిడేషన్ కార్డులపై న్యాయబద్ధ డిమాండ్‌కు మద్దతు**




మహబూబ్‌నగర్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి బ్యూరో) మహబూబ్‌నగర్ నగరంలోని క్రౌన్ గార్డెన్‌లో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలనే డిమాండ్ పూర్తిగా న్యాయబద్ధమైనదని పేర్కొన్నారు. మీడియా ప్రతినిధుల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మీడియాతో తనకు ఉన్న అనుబంధం చాలా కాలంగా కొనసాగుతుందని తెలిపారు. “నా రాజకీయ ప్రయాణం యూత్ క్లబ్ అధ్యక్షుడిగా ప్రారంభమైనప్పటి నుంచి నేటి వరకు మీడియా మిత్రులతో బలమైన సంబంధం కొనసాగుతోంది. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నా వంతు సహకారం ఎప్పటికీ ఉంటుంది” అని అన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి, ఫిషరీస్ చైర్మన్ గోనెల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ సభ్యురాలు బెక్కరి అనిత, 61వ డివిజన్ కార్పొరేటర్ ఉమైర్ కొత్వాల్, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు నరేందర్ చారి, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో హాజరైన పాత్రికేయులు స్థానిక సమస్యలు, జర్నలిస్టుల సంక్షేమం, భవిష్యత్తు కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.

## వాసవి మాత జయంతి సందర్భంగా కనకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**గద్వాల ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):**
జోగులాంబ గద్వాల జిల్లాలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి జయంతి పురస్కరించుకొని ఉదయము అమ్మవారు ఉత్సవ విగ్రహాలకు అధ్యక్షులు ఆలూరు బిలకంటి రాము పంచామృత అభిషేక కార్యక్రమం నిర్వహించిన అనంతరం సామూహిక క్షీరాభిషేకం నిర్వహించారు. గద్వాల పట్టణంలోని ఆర్యవైశ్యుల గోత్రనామ సంకల్పనతో క్షీరాభిషేకం అనంతరం హోమం నిర్వహించారు. అధ్యక్షులు ఆలూరు బిలకంటి రాము రాధిక ప్రధాన కార్యదర్శి నరహరి శ్రీనివాసులు(మాజీ కౌన్సిలర్) సంగీత,కోశాధికారి పత్తి రత్నాకర్ సరిత దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా సాయంత్రము మహిళలు చిన్నారుల ఆధ్వర్యంలో కోలాటాలు పోతురాజు వేషధారణ తో ప్రత్యేకంగా అలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్య సంఘం మహిళా సంఘం యువజన సంఘం సభ్యులు ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనగణన వివరాలను నమోదు చెసిన ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)**

జనగణన 2027లో భాగంగా తెలంగాణలో ప్రారంభమైన ఆన్‌లైన్ స్వీయ గణనలో ఆదివారం నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి వెబ్‌సైట్ ద్వారా స్వయంగా తన వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశాభివృద్ధికి మరియు భవిష్యత్తు ప్రణాళికలకు అత్యంత కీలకమైన కార్యక్రమంలో ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొనాలని,తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.



